క్లుప్తంగా

ఈశ్వరి మహాదేవి మందిర నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న చీమకుర్తి వాసులు

చీమకుర్తి: బ్రహ్మంగారిమఠంలోని శ్రీఈశ్వరి మహాదేవి మందిర నిర్మాణానికి చీమకుర్తి వాసులు రూ.1,55,431 విరాళం అందించారు. ఆదివారం బ్రహ్మంగారిమఠంలోని పీఠాధిపతి వీరకుమార స్వామికి ఆ మొత్తాన్ని అందించారు. గోనుగుంట సురేష్‌బాబు, చంద్రశేఖర్, మల్లికార్జున, సుధాకర్ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు



సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): సంతనూతలపాడులోని సుందరయ్య భవనంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. సీపీఎం నాయకుడు కోదాడ కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా, జిల్లా నాయకుడు నెరసుల వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, మస్తాన్, నరసింహం, శేషారావు, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు

చీమకుర్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు ఉద్యమించాలని సీఐటీయూ నాయకుడు సుబ్బారావు పిలుపునిచ్చారు. ఆదివారం చీమకుర్తిలోని యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించిన మండల స్థాయి మహాసభలో ఆయన మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్‌కోడ్స్‌ను ప్రభుత్వాలు తెచ్చాయన్నారు. బిల్డింగ్, ముఠాకార్మికులు, మైనింగ్ కార్మికుల సంక్షేమ బోర్డుల సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. కార్మికుల హక్కుల కోసం అందరూ కలిసి ఐక్యంగా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ, సీపీఎం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మహిళపై యువకుడి దాడి

కొత్తపట్నం: మహిళపై యువకుడు దాడి చేయడంతో పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన ఆదివారం మండలంలోని కె.పల్లెపాలెంలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ మహిళ ఉదయం 6 గంటలకు బహిర్భూమికి వెళ్లిన సమయంలో చీరాల గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శ్రీరాములు అనే యువకుడు దాడి చేశాడు. ఆమె చున్నీ గొంతుకు బిగించడంతో స్పృహ తప్పి పడిపోయింది. బీచ్ వద్దకు వినాయక నిమజ్జనానికి వచ్చిన భక్తులు గమనించి అతన్ని పట్టుకుని స్థానికులకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెళ్లి అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు ఎస్సై సుధాకర్‌బాబు తెలిపారు.



చీమకుర్తిలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు



ఉత్తమ ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఒంగోలు సిటీ: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పీవీఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో పీవీఆర్ శతాబ్ది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పీవీఆర్ పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ పొందిన వారిని, అదే పాఠశాలలో చదివి ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడిన వారిని ఘనంగా సన్మానించారు. గురువులు కొప్పోలు హనుమంతరావు, గుడ్లూరు రామచంద్రరావు, వారణాసి శ్రీనివాసశాస్త్రి, అంబటి రామ్మోహన్‌రావు, ఎస్.విజయలక్ష్మి, పి.మునిభూషణ్‌రావు, విజయ కుమారి, కె.సత్యజ్యోతి, కొఠారి వెంకటేశ్వరరావు, వడ్లమాని వీరయ్య, ఎస్పీ శ్రీనివాసరావు, సీహెచ్ లక్ష్మీనారాయణ, జాలాది స్వామి, తిప్పారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పి.లేము, ఎల్.రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పీవీఆర్ శతాబ్ది ఉత్సవ కమిటీ కన్వీనర్ ఆరిగ వీరప్రతాప్ అధ్యక్షత వహించగా, పీవీఆర్ ఆలుమ్నీ తరపున బోడపాటి సుబ్బారావు, కాటా ఆంజనేయులు, ఆర్గనైజర్లుగా తాతా రామకృష్ణ, తాతా విజయకుమార్, తాతా శ్రీనివాస్ (పాప), జాలాది పూర్ణ, తవ్వా కోటేశ్వరరావు, చిట్టెం శ్రీనివాసరావు, కేంద్రీయ విద్యాలయ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్, డాక్టర్ నల్లమల్లి సురేష్, పీఈటీ కె.వెంకటేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమ సంధానకర్తలుగా మరుధూరి సాయి, గుర్రం కృష్ణ, ఈదర సురేష్ వ్యవహరించారు. సన్మాన గ్రహీతలు పీవీఆర్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు సహకరించాలని, జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో దాదాపు 150 మంది వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



ఒంగోలు : తమ గురువులతో ఉపాధ్యాయులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

చీమకుర్తి: చీమకుర్తి మండలం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టీచర్లను ఆదివారం చీమకుర్తిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మున్సిపాలిటీలో మంచి సేవలందించి ఉత్తమ అధికారిగా సేవాపత్రం పొందిన కమిషనర్ వై.రామకృష్ణయ్యతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నల్లూరి వెంకటేశ్వరరావు, మద్దాళి విశ్వభారతి, జన్రాజుపల్లి యాకోబు, అంబటి వీరారెడ్డి, ఉప్పుటూరి బ్రహ్మయ్య, వాకా వెంకటేశ్వరరెడ్డి, ఎం.నాగకుమారశర్మను రోటరీక్లబ్ నిర్వాహకులు సత్కరించారు.

ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో...

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన జే యాకోబును ఆదివారం చీమకుర్తి ఎస్‌ఎస్‌పీ కాలనీలోని మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో సత్కరించారు. బొంతా ఏసుదాస్, పాటిబండ్ల జక్రయ్య, చింతలపాలెం బాబు, పేరం శ్రీనివాసరావు పాల్గొని యాకోబు సేవలను కొనియాడారు.

రామాయణ రత్నమాల పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణలో పాల్గొన్న నిర్వాహకులు, అతిథులు

ఒంగోలు మెట్రో: స్థానిక రంగారాయుడు చెరువు దగ్గర ఫ్యాన్సీ గూడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో ఆదివారం ఉదయం సుబ్బారావు రచించిన రామాయణ రత్నమాల సుందరాకాండ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభాధ్యక్షునిగా గాడేపల్లి దివాకరదత్తు వ్యవహరించగా, హర్షిణి విద్యాసంస్థల అధినేత రవికుమార్, వేమూరి బుజ్జి, ఆదిపూడి గిరిజా శాండిల్య తదితరులు పాల్గొని ఆవిష్కరించారు. గ్రంథ సమీక్ష సాహిత్య వేత్త పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శ్రీగిరి దేవస్థానం ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ఉన్నం జ్యోతి వాసు, కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మైనంపాటి సాయికుమార్, నారాయణ బాలసుబ్రహ్మణ్యం, సీహెచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సాగర్‌ను విజయవంతం చేయాలి

కొత్తపట్నం: స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్ కార్యక్రమాన్ని ఈ నెల 20వ తేదీ విజయవంతం చేయాలని ఇన్‌చార్జి సున్నపు తిరుపతిరావు కోరారు. మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆదివారం కె.పల్లెపాలెం బీచ్‌ను ఆయన సందర్శించి సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తపట్నం బీచ్ ప్రాంతంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వినాయక నిమజ్జనాల కారణంగా బీచ్ మొత్తం చెత్తతో నిండిపోయిందని, వెంటనే శుభ్రం చేయాలని సర్పంచ్‌లను ఆదేశించారు. ఈ నెల 20న జరగబోయే స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్ కార్యక్రమానికి ఫిషరీస్, మెరైన్, రెవెన్యూ, ఫారెస్ట్, టూరిస్ట్, ఎన్జీవోస్, సొసైటీస్, లోకల్ గ్రామ కాపులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని మత్స్యకార సంక్షేమ సమితి తరఫున కోరారు. కార్యక్రమంలో మత్స్యకార సంక్షేమ సమితి అధ్యక్షుడు పొన్నపూడి వెంకటేష్, శ్రీనివాసులు, కొండూరి తిరుపతిరావు, నాయుడు ఈశ్వరరావు, అక్కంగారి లక్ష్మణ్, పొన్నపూడి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరావు

వైభవంగా వినాయకుని ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న యువత

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): మండలంలోని గురవారెడ్డిపాలెం గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం ప్రారంభమైన శోభాయాత్రలో యువత, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని డీజే సంగీతానికి నృత్యాలు చేశారు. పూలతో అలంకరించిన వాహనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణపతి బప్పా.. మోరియా నినాదాలతో గ్రామం మార్మోగింది. సాయంత్రం స్థానిక చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేసి ఉత్సవాలను ముగించారు.



ఒంగోలులోని కర్నూలు రోడ్డులో శ్రీనగర్ కాలనీలో విజయ గణపతి ఆలయాన్ని మూసివేస్తున్న అర్చకుడు




ఒంగోలు కేశవస్వామిపేటలో మూసివేసిన ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం

ఆర్టీసీ హాస్పిటల్లో వ్యక్తి ఆత్మహత్య

ఒంగోలు టౌన్: స్థానిక ఆర్టీసీ హాస్పిటల్లో ఎవరూ లేని సమయంలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం... సంతనూతలపాడు మండలం చిలగపాడు గ్రామానికి చెందిన బుడంగుంట బ్రహ్మయ్య (40) ఆర్టీసీ హాస్పిటల్లో పైకప్పునకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించాడు. ఆదివారం ఉదయం ఆస్పత్రికి తాళాలు వేసి ఉన్న సమయంలో గోడదూకి లోపలకు వెళ్లాడు. పైకప్పు దంతేనికి ఉరి వేసుకున్నాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్ర గ్రహణంతో దేవాలయాల మూసివేత



ఒంగోలు కేశవస్వామిపేటలోని వీరాంజనేయస్వామి ఆలయం



ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ వద్ద మూసివేసిన శివాలయం

ఒంగోలు మెట్రో: రాహు గ్రస్త చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా దేవాలయాలను మూసివేశారు. రోజువారీ పూజలు నిర్వహించి స్వామివారు, అమ్మవార్లకు మహానైవేద్యం సమర్పించిన అనంతరం దేవాలయాలను మూసివేశారు. తిరిగి సోమవారం ఉదయం ఆలయాలను శుద్ధిచేసి పుణ్యాహవాచనం నిర్వహించి స్వామి, అమ్మవార్లకు అభిషేక పూజాక్రతులు జరిపిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని దేవస్థానాల కార్యనిర్వహణాధికారులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ తిరునాళ్ల


పామూరు: మండల కేంద్రమైన పామూరు డీవీపాలెంలో గ్రామ దేవత పోలేరమ్మ తిరునాళ్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పొంగళ్లు నైవేద్యంగాసమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని పెద్ద అలవపాడు పంచాయతీ వడ్డెపాలెంలో పోలేరమ్మ తల్లి పొంగళ్లు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు కృష్ణ, శివయ్య, పరంధామయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేశారు.



పోలేరమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో వేనూతల కాటమరాజుస్వామి

పెద్దారవీడు: మండలంలోని గుండంచర్ల గ్రామం సమీపంలో నల్లమల అడవిలో వెలసిన గంగాభవానీ వేనూతల కాటమరాజుస్వామి, మండల కేంద్రం పెద్దారవీడు గ్రామం సమీపంలో వెలసిన అంకాళమ్మ దేవత, ఎస్ కొత్తపల్లి గ్రామం సమీపంలో వెలసిన నాగాంజనేయస్వామి పుట్టకు ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాటమరాజుస్వామి, గంగభవానీ దేవతకు అభిషేకాలు, కుంకుమార్చన, పూజలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు అంకాళమ్మ దేవతకు పసుపు, కుంకుమ, చీరలు, గాజులు, నాగమయ్యపుట్టకు పాలు, పండ్లు సమర్పించారు. ఆలయాల ప్రాంగణంలో పొంగళ్లు తయారు చేసి స్వామి, అమ్మవార్లకు చెల్లించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, కాయకర్పూరం సమర్పించి, మొక్కులు చెల్లించారు.

వైభవంగా గిరి ప్రదక్షిణ ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయ గిరి ప్రదక్షిణ ఆదివారం వైభవంగా జరిగింది. త్రిపురాంతకం కుమారగిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రతి పౌర్ణమి రోజున నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో భక్తజనులు ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఆశీర్వచనం అందించి ప్రసాదాలు పంపిణీ చేశారు.



త్రిపురాంతకం గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల ఏర్పాటు

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ గ్రామ కమిటీలను ఆ పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది.

త్రిపురాంతకం మండలంలో...

మండలంలోని డీవీఎన్ కాలనీ గ్రామ ప్రెసిడెంట్‌గా జె.నాగయ్య, జనరల్ సెక్రటరీలుగా పి.వెంకటేశ్వర్లు, ఎం.నాగేశ్వరరావు, ఎ.శ్రీను, ఎస్.వెంకటేశ్వర్లు, ఎ.శ్రీనివాసులు, టి.కోటయ్య, ఎం.రవికుమార్, టి.బాలయ్య, దూపాడు గ్రామ ప్రెసిడెంట్‌గా కె.వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎం.పిలట్, కె.దానియేలు, ఎస్.పెద్దనాసర్‌రెడ్డి, వై.నడిపయ్య, సెక్రటరీలుగా కె.చిన్నరామయ్య, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఎస్.వెంకటచెన్నయ్య, ఎస్.రూతుబాబు, జి.ఉమ్మడివరం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎ.ఆదిరాములు, జనరల్ సెక్రటరీలుగా ఎ.చిన్నశ్రీను, బి.నాసరయ్య, ఇ.సాంబయ్య, పి.పెద్దశ్రీను, సెక్రటరీలుగా ఐ.పోలయ్య, పి.కోటేశ్వరరావు, ఎ.శ్రీను, ఎ.కోటయ్య, గొల్లపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా కె.ప్రసాద్, జనరల్ సెక్రటరీలుగా జి.బాలగురవయ్య, వి.సత్యాలు, ఎం.వెంకటేశ్వర్లు, వై.ఎల్లేష్, వై.ఏసోబు, వై.ఎల్లయ్య, వై.నగేష్,వై.కోటయ్య, కంకణాలపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.చిన్నరాజయ్య, జనరల్ సెక్రటరీలుగా వి.ఆంజనేయులు, జి.ఎల్లయ్య, బి.పాలంకయ్య, జె.శ్రీను, సెక్రటరీలుగా పి.బాల లింగయ్య, బి.యకోబు, బి.ఆదాం, బి.చిన్న ఏసోబు, మేడపి గ్రామ ప్రెసిడెంట్‌గా జి.హనుమయ్య, జనరల్ సెక్రటరీలుగా జి.అశోక్‌బాబు, జి.శ్రీనివాసరావు, ఎస్.నాసర్‌వలి, డి.రమేష్, డి.వెంకటేశ్వర్లు, ఎన్.వెంకటయ్య, జి.వెంకటసుబ్బయ్య, డి.నరసింహులు, మిట్టపాలెం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.శంకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా టి.చెన్నారెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.నగేష్, ఎం.యేహాన్, సెక్రటరీలుగా టి.నాగేశ్వరరావు, ఎం.వెంకట నారాయణ, ఎం.వెంకటయ్య, ఎం.పెద్దబాబు, నడిగడ్డ గ్రామ ప్రెసిడెంట్‌గా జి.రమణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బి.కోటిరెడ్డి, జి.వెంకటనారాయణరెడ్డి, వై.సుబ్బారెడ్డి, వి.వెంకటరెడ్డి, సెక్రటరీలుగా ఎస్.ఏలియా, యు.సుబ్బారావు, ఎం.రవి, పి.వెంకటేశ్వర్లు, ఒడ్డుపాలెం గ్రామ ప్రెసిడెంట్‌గా ఒ.చిన్న వీరయ్య, జనరల్ సెక్రటరీలుగా ఒ.రమేష్, పి.పుల్లారావు, జి.తిరుపతిరెడ్డి, కె.సురేష్, సెక్రటరీలుగా కె.మరియబాబు, బి.వెంకటస్వామి, ఇ.కృష్ణ, డి.నాగూర్, పాతఅన్నసముద్రం గ్రామ ప్రెసిడెంట్‌గా పి.చిన్న వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీలుగా వి.వెంకటేశ్వర్లు, జె.పోలురాజు, టి.శ్రీను, బి.వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా ఎం.రామయ్య, డి.ఆంజనేయులు, పి.సామియేల్, ఎ.రమణారెడ్డి, పాత అన్నసముద్రం ప్రెసిడెంట్‌గా డి.సుబ్బయ్య, జనరల్ సెక్రటరీలుగా పి.వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు, పి.అచ్చయ్య, సెక్రటరీలుగా ఆర్.పెద్దగంగరాజు, ఎం.ఆవుల రాజయ్య, డి.సుబ్బారావు, ఎం.వెంకటేశ్వర్లు, రాజుపాలెం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎ.చెన్నకేశవరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎ.అంజిరెడ్డి, జి.నరసింహులు, సి.సుందరయ్య, కె.చిన్నఅంకిరెడ్డి, సెక్రటరీలుగా బి.గాలయ్య, టి.శ్రీను, టి.బాలు, ఎ.వీరారెడ్డి, సంగం తండా గ్రామ ప్రెసిడెంట్‌గా ఆర్.సక్రూనాయక్, జనరల్ సెక్రటరీలుగా పి.చిన్న మౌలాలి, జి.గంగరాములు, ఆర్.రాంబాబునాయక్, బి.వెంకటేశ్వర్లు నాయక్, జి.ఆదెయ్య, బి.గోవింద్ నాయక్, కె.సుబ్బారావు, ఆర్.రాజానాయక్, సోమేపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా ఆర్.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీలుగా జి.సాంబయ్య, ఆర్.ఏడుకొండలు, వి.కోటేశ్వరరావు, పి.రామయ్య, ఎం.గురవయ్య, డి.వెంకటరవణయ్య, ఎస్.ప్రశాంత్, విశ్వనాధపురం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.రంగబాబు, జనరల్ సెక్రటరీలుగా జి.చిన్నరంగయ్య, జి.కుమార్, డి.నాసర్‌వలి, వై.బాబురావు, సెక్రటరీలుగా సి.వెంకటనారాయణ, ఎం.పెద్దపాపయ్య, పి.వెంకటేష్, కె.చిన్న సుబ్బయ్యలను నియమించారు.

పెద్దదోర్నాల మండలంలో...

బోడేనాయక్ తండా గ్రామ ప్రెసిడెంట్‌గా కె.కృష్ణానాయక్, జనరల్ సెక్రటరీలుగా పి.హనుమాన్‌నాయక్, డి.బాలు నాయక్, డి.రాంజీ, కె.పోలయ్య, సెక్రటరీలుగా డి.రామనాయక్, సి.ఎర్రబయ్యన్న, జె.కోటానాయక్, పి.ఆంజనేయ నాయక్, చిన్న గుడిపాడు గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.వెంకటరమణబాబు, జనరల్ సెక్రటరీలుగా ఐ.చిన్నరాములు, ఎం.రమేష్, జె.సాయి, జె.శ్రీనివాసులు, సెక్రటరీలుగా డి.పెద్దిరాజు, జి.కాశిరెడ్డి, జె.దానియేలు, పి.దానం, చింతల గ్రామ ప్రెసిడెంట్‌గా కె.పోతయ్య, జనరల్ సెక్రటరీలుగా కె.వెంకటయ్య, జె.పోతురాజు, బి.ఆవులయ్య, బి.వెంకటరత్నం, సెక్రటరీలుగా కె.అయ్యన్న, కె.వెంకటేశం, కుడుముల వెంకటేశ్వం, కె.బయ్యన్న, గంటవానిపల్లె గ్రామ ప్రెసిడెంట్‌గా వై.కోటిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బి.మంత్రూనాయక్, ఎ.కొండయ్య, బి.వెంకటస్వామి, పి.బాల మంత్రూనాయక్, సెక్రటరీలుగా కె.చిన్న వెంకటేశ్వరరెడ్డి, జి.శివానాయక్, వై.పెద్ద జాన్, ఎస్.ఆనందరావు, జమ్మిదోర్నాల ప్రెసిడెంట్‌గా బి.ఆవులయ్య, జనరల్ సెక్రటరీలుగా బి.రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, బి.రాజులు, ఎం.నాగేశ్వరరావు, సి.రాజులు, సి.గంగయ్య, పి.రాజేష్, పి.జక్కయ్య, కటకానిపల్లె గ్రామ ప్రెసిడెంట్‌గా డి.రమణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బి.రాజయ్య, ఆర్.బాలకాశి, కె.తిరుపతిరెడ్డి, వై.వందనం, సెక్రటరీలుగా ఎస్.రమణయ్య, పి.వీరయ్య, డి.చిన్న నాసర్, ఆర్.పోలయ్య, కొర్రపోలు గ్రామ ప్రెసిడెంట్‌గా బి.వీరన్న, జనరల్ సెక్రటరీలుగా కె.వెంకటేశం, డి.మల్లయ్య, కుడుముల వెంకటేశం, ఎ.రామారావు, సెక్రటరీలుగా యు.హనుమయ్య, యు.పెద్దమల్లయ్య, సి.పోలయ్య, ఎ.కటికలు, పెద్ద బొమ్మలాపురం గ్రామ ప్రెసిడెంట్‌గా సి.మల్లికార్జునరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా జి.శ్రీనివాసరెడ్డి, ఎస్.సంగిరెడ్డి, ఆర్.నాగేశ్వరరావు, జి.వెంకటయ్య, ఎ.వీరారెడ్డి, కె.లక్ష్మినారాయణ, ఎస్.బాల కోటయ్య, బి.శ్యాంబాబు, వై.చెర్లోపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా వి.శివనారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎ.నాగిరెడ్డి, ఎస్.యర్రయ్య, జె.పెద్ద కాశయ్య, పి.కాశయ్య, సెక్రటరీలుగా బి.బాలవర్ధిరెడ్డి, ఆర్.చిన్నబాబి, జి.రవి, కె.ప్రసాద్, యడవల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా సి.వెంకటేశ్వరరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా వి.హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్.ఆంజనేయులు, సి.బాలవెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా టి.శ్రీను, సి.బాలక్రిష్ణ, ఎస్.వెంకటయ్య, కె.రమేష్‌లను నియమించారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు [illegible] ప్రకాశంజిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, [illegible] గ్రామకాపురస్తుడు లేట్ ఫుంగనాల వెంకట సుబ్బయ్య గారి కుమారుడు గోవిందరావు. [illegible]

[illegible] శ్రీమతి ఫుంగనాల వెంకట రమణమ్మ గారు మా క్లయింటు పేరట తే.01.12.2006దిన సెటిల్మెంట్ దస్తావేజు [illegible] ఒంగోలు స.రి. వారి ఆఫీసునందు దస్తావేజు నెం. 9470/2006 [illegible]

షెడ్యూలు: ప్రకాశంజిల్లా – ఒంగోలు స.రి. యిలాకా – ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ – పెర్నమిట్ట గ్రామ సర్వే నెం. 30/3 [illegible] యు. 1.14సెంట్లు మరియు సర్వే నెం. 30/4 [illegible] సర్వే నెం. 30/3బిలో యు.0.42 సెంట్లు మరియు సర్వే నెం. 30/4బిలో యు. 0.56 సెంట్లు వెరశి యు. 0.98 సెంట్లు భూమికి హద్దులు : **తూర్పు:** [illegible] **పడమర:** [illegible] **ఉత్తరం:** [illegible]

స్థలం : ఒంగోలు
తేది: 07.09.2025.

కొమ్ము రామలింగం, బోడపాటి శ్రీనివాసరావు, అడ్వకేట్స్, బృందావన్ నగర్, శ్రీ సాయి ఎన్‌క్లేవ్ ఒంగోలు.
ఫోన్: 9866588599